ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ

ఎమ్మెల్యే సంజయ్‌కు రమణ పరామర్శ

జగిత్యాల, ఏప్రిల్ 22: జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, తండ్రి హనుమంతరావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ, సతీమణి సంధ్య పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే సంజయ్..

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 22: ధరూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు కొలుగూరి సత్యనారాయణ రావు తండ్రి గోవింద రావు మరణించాడు. బాధిత కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. అలాగే చల్‌గల్‌కు చెందిన నీరటి ఆదిత్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని, జగిత్యాల పట్టణానికి చెందిన ఎత్తేమ్మధ్ ఉర్ధూ పత్రిక పాత్రికేయులు ఇప్తీకర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక్కడ నాయకులు దామోదర్‌రావు, ప్రభాకర్, మంచాల కృష్ణ, రవీందర్ రావు, చెట్లపెల్లి మోహన్‌రెడ్డి, ఎల్ల రాజన్న, తరాల వెంకటేశ్, దాసరి నర్సయ్య, సుల్తానుద్దీన్ అహ్మద్, ఫజల్ బేగ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

చాడ మనీష్ (ఫైల్)

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 22 : కోరుట్ల మున్సిపాలిటీలో విలీనమైన ఏకీన్‌పూర్ గ్రామంలోని గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చాడ మనీష్(25) అనే యువకుడు తమిళనాడులోని పాండిచ్చేరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన చాడ రామకిషన్–మంజుల దంపతుల కుమారుడు చాడ మనీష్ హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో విధులను నిర్వహిస్తున్నాడు. ప్రాజెక్టు వర్క్‌పై నలుగురు ఉద్యోగులు పాండిచ్చేరికి వెళ్లారు. మనీష్‌తో పాటు మహిళా ఉద్యోగి మృతి చెందారు. కోడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు.

కారు ఢీకొని..

కొడిమ్యాల, ఏప్రిల్ 22: మండలంలోని దొంగలమర్రి స్టేజి సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామానికి చెందిన నీరటి ఆదిత్య(15) తన స్నేహితుడు సమద్‌తో కలిసి బైక్‌పై జగిత్యాలకు వెళ్తున్నారు. దొంగల మర్రి వద్ద ఎదురుగా వస్తున్న కారు అతివేగంతో బైక్‌ను ఢీకొన్నది. ఆదిత్య, సమద్ బైక్‌పై నుంచి ఎగిరిపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వీరిని మొదట జగిత్యాల దవాఖాన, అక్కడి నుంచి కరీంనగర్ దవాఖానకు తీసుకెళ్లారు. ఆదిత్య దవాఖానలో చికిత్స పొందుతూ మరణించాడు. సోమవారం ఆదిత్య తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

'ఓటుహక్కు'పై అవగాహన

- కొండగట్టు హనుమాన్ ఆలయ ఆవరణలో కళాకారుల ప్రదర్శన
- స్వీప్‌లో భాగంగా విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం

కోరుట్ల: రామకృష్ణ కాలేజీలో ఓటేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

మల్యాల, ఏప్రిల్ 22: కొండగట్టు అంజనేయస్వామి సన్నిధానంలో కలెక్టర్ యాస్మిన్ బాష ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగంపై కళాబృందం సభ్యులు అవగాహన కల్పించారు. ఆటపాటల రూపంలో ఓటు ప్రాధాన్యతను వివరించారు. ఇక్కడ డీపీఆర్వో భీంకుమార్, కళాకారులు మహిపాల్, మల్లిక్ తేజ, రాజేందర్, ప్రవీణ్, అశోక్, రమేశ్, సురేశ్, ప్రకాశ్, పోచయ్య, రాజ్‌కుమార్, రాజేశ్వరీ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: మెహందీతో చేతిపై రాసిన నినాదాలను చూపుతున్న ఉద్యోగులు

మెట్‌పల్లి,ఏప్రిల్ 22:ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ సమావేశం హాల్‌లో ఓటు హక్కుపై స్వీప్‌లో భాగంగా అవగాహన కల్పించారు. ఉద్యోగులు ఓటు హక్కుకు సంబంధించి మెహందీతో చేతిపై రాసిన నినాదాలను ప్రదర్శించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ మోహన్, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది రత్నాకర్, మున్సిపల్, మెప్మా సిబ్బంది ఉన్నారు.

కోరుట్ల, ఏప్రిల్ 22: పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు స్వీప్‌లో భాగంగా ఓటు హక్కు వినియోగంపై మున్సిపల్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐ ఓట్ ఫర్ షూర్ నినాదంతో విద్యార్థులు ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మహేశ్ ఉన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

కొండగట్టులో బాజిరెడ్డి ప్రత్యేక పూజలు

మల్యాల, ఏప్రిల్ 22 : కొండగట్టు హనుమాన్ సన్నిధిలో సోమవారం నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీగా గెలిచేలా స్వామివారు అనుగ్రహించాలని ముడుపు కట్టారు. కార్యక్రమంలో ఉపప్రధాన అర్చకులు చిరంజీవస్వామి, నాయకులు దావ సురేశ్, దామోదర్‌రావు, ఆనందరావు ఉన్నారు.

హనుమాన్ చిన్న జయంతికి అన్ని ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

మల్యాల, ఏప్రిల్ 22 : కొండగట్టు అంజనేయస్వామి సన్నిధానంలో మంగళవారం హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ఉన్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష తెలిపారు. ఈ నేపథ్యంలోనే కొండగట్టు ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటూ భక్తులను అడిగి ఏర్పాట్లపై ఆరా తీశారు. ఆలయ ప్రాంగణంలో 114 సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా పెడుతున్నామన్నారు. మాల విరమణ, కేశఖండనం, ప్రత్యేక ప్రసాదాల విక్రయాల కేంద్రాలు, వైద్యశిబిరం ను పరిశీలించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో పులి మధుసూదన్, ఆలయ ఈవో చంద్రశేఖర్, జగిత్యాల డీఎస్పీ చంద్రశేఖర్, ప్రత్యేకాధికారి కృష్ణ ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓటేయద్దు

మాట్లాడుతున్న ముల్కల గంగారాం

వెల్గటూర్, ఏప్రిల్ 22: లోక్‌సభ ఎన్నికల్లో మాదిగలకు టికెట్ ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల డిపాజిట్లను గల్లంతు చేసి సీఎం రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని దళిత సంఘాల సీనియర్ నేత ముల్కల గంగారాం పిలుపునిచ్చారు. సోమవారం కిషన్‌రావుపేట లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దళిత సంఘాల ముఖ్య నాయకుల సమావేశానికి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్న మాదిగ వర్గాన్ని విస్మరించడం బాధాకరమన్నారు. పెద్దపల్లి నుంచి ఒకే కుటుంబానికి చెందిన మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వంశీకి ఏ విధంగా పార్లమెంట్ టికెట్ ఇచ్చారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ మాదిగల ఓట్ల కోసమే నామినేటేడ్ పదవులు ఆశ చూపుతున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్న బీజేపీకి ఓటేయద్దని కోరారు. పెద్దపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పులకు మద్దతుగా నిలువాలని విజ్ఞప్తిచేశారు. సమావేశంలో దళిత సంఘాల నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ కవ్వంపల్లి హన్మాండ్లు, నాయకులు ఆవునూరు శ్రీకాంత్, మెరుగు ప్రకాశ్, ఎలకటూరి కుమార్, మోకరిపల్లి నగేశ్ , తడగొండ కిరణ్, రాజు, రాము, ఎల్లయ్య, బాబు తడగొండ తదితరులు ఉన్నారు.

నేడు మార్కెట్‌కు సెలవు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 22: హనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

మెరుగైన సేవలందించడమే లక్ష్యం

బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న శోభ

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 22: ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా గ్రామాల్లో బ్రాంచ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్‌పర్సన్ శోభ పేర్కొన్నారు. సోమవారం జగ్గసాగర్‌లో ఏర్పాటు చేసిన టీజీబీ 434వ బ్రాంచ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకు ద్వారా జీరో ఖాతాలు తెరిచే సదుపాయముందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలు సైతం మంజూరు చేస్తామని, వినియోగించుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో ఖాతాదారులకు ఉత్తమ సేవలందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నరేశ్, కోశాధికారి ప్రణయ్, మెట్‌పల్లి శాఖ మేనేజర్ పవన్‌కుమార్ ఉన్నారు.

పసుపు @ రూ.16,516

మెట్‌పల్లి,ఏప్రిల్22: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం పసుపు ధరలు కొంత ఉపశమనం కలిగించాయి. పసుపు కాడి రకం క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 16,516, కనిష్ఠంగా రూ. 6 వేలు, పసుపు గోళ క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ. 14, 444, కనిష్ఠ ధర రూ. 9,179, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ. 13,201, కనిష్ఠ ధర రూ. 11,999 పలికింది. ఇప్పటి వరకు మార్కెట్‌లో 27760 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

ఆలయ కమిటీ

వెల్గటూర్, ఏప్రిల్ 22 : మండలంలోని కప్పారావుపేట అంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బోడకుంటి శ్రీనివాస్, అధ్యక్షుడిగా పంజాల తిరుపతి, ఉపాధ్యక్షులు కొత్త హరీశ్, మోట పలుకుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి తనుగుల చంద్రమౌళి, కోశాధికారి రంగం మధు, సలహాదారులు బలసాని రవి, మంచాల గోపాల్, సంగెం అశోక్, వేముల ప్రవీణ్, గర్వంధుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి మిరాల హరీశ్, కార్యదర్శిగా నాగపూరి రవిని ఎన్నుకున్నారు.

మేడిపల్లి కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 22: మెట్‌పల్లి మండలం మేడిపల్లి పంచాయతీ కార్యదర్శిపై అదే గ్రామానికి చెందిన ఆడెపు సౌమ్య కలెక్టర్ యాస్మిన్ బాషాకు సోమవారం ఫిర్యాదు చేశారు. తన స్థలంలో షటర్ నిర్మాణం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా, గ్రామ మున్నూరుకాపు సంఘ సభ్యులు అభ్యంతరం తెలుపుతున్నారని, పంచాయతీ కార్యదర్శి అనుమతి పత్రాన్ని పెండింగిలో పెట్టిందన్నారు. సివిల్ కోర్టుకు వెళ్లి వారిపై ఇంజెక్షన్ ఆర్డర్ పొందినట్లు తెలిపారు. పది రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. పోలీసుల నుంచి ఏలాంటి చర్యలు లేకపోవడంతో కోర్టు అనుమతితో తన స్థలంలో పిల్లర్ల నిర్మాణం కోసం తవ్విన గుంత లను పూడ్చి వేయాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని ఈనెల 18న కార్యదర్శి తనకు నోటీసు పంపినట్లు చెప్పారు.

చైన్ స్నాచింగ్

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 22 : పట్టణంలోని వెంకటసాయినగర్‌లోని విజయలక్ష్మి అనే వృద్ధురాలి మెడలోంచి గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం చైన్ స్నాచింగ్‌కి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. వృద్ధురాలు ఆరుబయట వాకింగ్ చేస్తుండగా ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు మెడలోంచి రెండు తులాల చైన్‌ను లాక్కెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

నువ్వు పంట పరిశీలన

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 22 : మండలంలోని జోగన్‌పల్లిలో నువ్వుల పంటను మండల వ్యవసాధికారి నాగమణి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ మేరకు గ్రామానికి చెందిన సామ నాగేశ్వర్‌రెడ్డి క్షేత్రంలో పోలాస వ్యవసాయ పరిశోధన సంస్థ అందజేసిన జేసీఎస్–3287 నువ్వు పంటను పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈ పంట రకం నువ్వు పంట 90 రోజుల నుంచి 95 రోజుల మధ్య పంట చేతికి వస్తుందని, తెగుళ్లకు తట్టుకొని ఎకరానికి 4 నుంచి 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆమె వివరించారు.

ఒత్తిడి తగ్గించేందుకు టెలీమానస్

జగిత్యాల, ఏప్రిల్ 22: ఇంటర్, పదో తరగతి పరీక్షల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గించేందుకు టెలీమానస్‌ను ప్రారంభించామని డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీధర్, జిల్లా ప్రోగ్రాం అధికారి డా సమియుద్దీన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది ఉచిత ఆరోగ్య సేవ అనీ, 24 గంటలూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ టెలీమానస్‌ను ఫోన్‌ద్వారా సంప్రదించినప్పుడు, వారికి నచ్చిన భాషలో పలకరిస్తారని, అప్పుడు వారు శిక్షణ పొందిన మానసిక ఆరోగ్య నిపుణులతో కనెక్ట్ చేస్తారని పేర్కొన్నారు. మానసిక వైద్యులు, క్లినికల్ సైకాలజిస్టులు, మానసిక సామాజిక కార్యకర్తలు, నర్సులు అందుబాటులో ఉంటారని తెలిపారు. పరీక్ష ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించవనే విషయాన్ని తల్లిదండ్రులు పిల్లలకు తెలియజెప్పాలన్నారు. అవసరమున్నవారు టెలీ మానస్ హెల్ప్ లైన్ నంబర్లు 14416 లేదా 1800 8914416కు ఫోన్ చేయాలని సూచించారు.

పూరి గుడిసె దగ్ధం

సారంగాపూర్, ఏప్రిల్22: బీర్‌పూర్‌లోని నాయకపు గూడెంలో ఆదివారం రాత్రి బద్ది లింగన్నకు చెందిన పూరిగుడిసె ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ, లక్ష నగదు, రెండు తులాల బంగారం, సామగ్రి, ధాన్యం, మిర్చి కాలిపోయిందని బాధితుడు తెలిపారు. సమారు రూ. 8 లక్షల ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరాడు.

కంటి పరీక్షలు

గొల్లపల్లి, ఏప్రిల్ 22: గొల్లపల్లిలోని కస్తూర్బా స్కూల్ విద్యార్థినులకు సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. 124 మంది విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించగా నలుగురికి కంటి కళ్లజోళ్లు అందించినట్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ ఎన్. నరేశ్, ఆప్తాల్మిక్ అధికారి తిరుపతి, సీహెచ్‌వో గట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

మల్లాపూర్, ఏప్రిల్ 22: మండలంలోని సిరిపూర్‌కు చెందిన మహిపాల్‌రెడ్డి స్మారకార్థం ఆయన మిత్ర మండలి సభ్యుల ఆధ్వర్యంలోస్థానిక కేవీఎస్ఆర్ మినీ స్టేడియంలో మండలస్థాయి క్రికెట్ టోర్నీని సోమవారం ప్రారంభించారు. అంతకుముందు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఇక్కడ మిత్ర మండలి సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాజేందర్, మహేష్, స్వామిగౌడ్ ఉన్నారు.

కొండగట్టు క్షేత్రం..కాషాయమయం

- ప్రారంభమైన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు

కొండపై జై శ్రీరాం అంటూ నినదిస్తున్న హనుమాన్ దీక్షాపరులు

మల్యాల,ఏప్రిల్ 22: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి పుణ్యక్షేత్రంలో హన్మాన్ చిన్న జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన హనుమాన్ దీక్షాపరులతో ఆలయ పరిసరాలు కాషాయరంగు పులుముకున్నాయి. జయంతి ఉత్సవాల మొదటి రోజు వేకువ జాముననే దీక్షల విరమణకు కాషాయదండు ఆలయానికి చేరుకున్నది. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం దీక్షాపరులు మాల విరమణ స్థలానికి చేరుకున్నారు. భక్తుల కోసం రెండు మినీ బస్సులను ఏర్పాటు చేశారు. ఈవో చంద్రశేఖర్, హనుమాన్ జయంతి ఉత్సవ ప్రత్యేకాధికారి కృష్ణప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మాల విరమణ మండపలంలో దీక్షాస్వాములు

కొండగట్టుకు తరలివస్తున్న దీక్షాపరులు

ధ్యానంతో మానసిక ప్రశాంతత

ధ్యాన శిక్షణ తరగతులకు హాజరైన మహిళలు

మారుతీనగర్,ఏప్రిల్ 22 : నిత్యం ధ్యాన సాధనతో మానసిక ప్రశాంతత సమకూరుతుందని మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ సభ్యురాలు కూకట్‌పల్లి లక్ష్మి అన్నారు. మెట్‌పల్లిలోని రెడ్‌క్రాస్ బిల్డింగ్‌లో శ్రీ సాయి దత్త పిరమిడ్ ధ్యాన కేంద్రం అధ్యక్షురాలు నారోజు రమాదేవి ఆధ్వర్యంలో 41రోజుల నుంచి ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు ఆదివారం రాత్రి ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వివిధ జిల్లాల నుంచి సీనియర్ ధ్యాన (శిక్షకులు) బోధకులు ఆత్మజ్ఞాన పొందడానికి వారు నేర్చుకున్న పలు అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ అధ్యక్షురాలు సునీత, జగిత్యాల అధ్యక్షులు సత్యనారాయణ, బోధన్ రజిత, వాణి, శ్రీ సాయి దత్త పిరమిడ్ ధ్యాన కేంద్రం సభ్యులు ఉన్నారు.

పోలింగ్‌స్టేషన్ లోకేషన్ మార్పుపై అవగాహన

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 22: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఓటరు సమాచార స్లిప్పులు, పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పుపై వివిధ పార్టీల నాయకులకు ఆర్డీవో ఆనంద్‌కుమార్ సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా 16 పోలింగ్ స్టేషన్ లోకేషన్ల మార్పు చేసినట్లు వివరించారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు దూర భారం తగ్గించ్చేందుకు అనువుగా ఉన్న ప్రదేశాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ చిట్యాల కిషన్, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరెపల్లి స్కూల్‌లో వీడ్కోలు వేడుకలు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ధర్మపురి,ఏప్రిల్22: మండలంలోని ఆరెపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు బెజ్జంకి నితిన్‌కుమార్ మాట్లాడుతూ బాల్య దశలోనే పిల్లల అభిరుచులను పసిగట్టి వారిని ఆదిశగా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మ్యాన పవన్‌కుమార్, గుగ్గిల సరోజ, దుంపేట చామంతి తదితరులు ఉన్నారు.

వైభవంగా సీతారామచంద్రస్వామి రథోత్సవం

పెగడపల్లి , ఏప్రిల్ 22: నంచర్ల గ్రామంలో సీతారామచంద్రస్వామి వారి రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సీతారాముల ఉత్సవ విగ్రహాలను రథంపై ఆసీనులను చేసి ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి రథాన్ని లాగుతూ రామనామస్మరణతో హోరెత్తించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, హరి గోపాల్, విండో చైర్మన్ వేణుగోపాల్ ఉన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గొల్లపల్లి, ఏప్రిల్ 22: దట్నూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న లింగంపల్లి చంద్రయ్య ఇటీవలహఠాన్మరణం చెందాడు. తోటి ఉపాధ్యాయులు ఆయన కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన స్వగ్రామమైన గుల్లకోటలో సోమవారం చంద్రయ్య తల్లికి నగదును పంపిణీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో చంద్రయ్య చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో టీచర్లు మొగిలి రవి, మహేశ్‌గౌడ్, రాయి శ్రీనివాస్, కందుకూరి గంగారెడ్డి, రాజేశ్, రమేశ్, దేవేందర్, సుదర్శన్, జ్ఞానేశ్వర్, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కిశోర్‌కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్ ఉన్నారు.

హనుమాన్ భక్తులకు పండ్లు, చల్ల పంపిణీ

పండ్లు పంపిణీ చేస్తున్న దేవేందర్, భాగ్యలక్ష్మి

జగిత్యాల, ఏప్రిల్ 22: జగిత్యాలకు చెందిన మూసిపట్ల వెంకటరమణయ్య, వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం వారి కొడుకు ముసిపట్ల దేవేందర్, సతీమణి భాగ్యలక్ష్మి, కూతురు కౌముది సోమవారం హనుమాన్ భక్తులకు పండ్లు, చల్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

దీక్షాపరులకు అల్పాహారం

మేడిపల్లి, ఏప్రిల్ 22 : మేడిపల్లి మండల కేంద్రంలో సోమవారం ఆంజనే య స్వాములకు అల్పాహారం, పాలు, బిస్కెట్లను రెండవ ఎంపీటీసీ మకిలి దాస్ పంపిణీ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేశవేని కృష్ణ, నాయకులు తోపారపు అర్జున్, కేతవేణి మహేందర్, శేఖర్ ఉన్నారు.

మైనార్టీల ఔదార్యం

కోరుట్ల, ఏప్రిల్ 22 : పట్టణంలోని జమీల్ పుర మైనార్టీ జడ్పీ యూత్ ఆధ్వర్యంలో సోమవారం హనుమాన్ దీక్ష స్వాములకు పండ్లు, మినరల్ బాటిల్స్ పంపిణీ చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఇక్కడ యూత్ సభ్యులు బాసిత్, ఉమెర్, ఆయన్, జావేద్ తదితరులు పాల్గొన్నారు. కాగా, మైనార్టీ నాయకులను పలువురు అభినందించారు.

అకాల వర్షం..తడిసిన ధాన్యం

భూషణరావుపేటలో ధాన్యం కుప్పల్లోకి చేరిన వర్షపునీరు

కథలాపూర్, ఏప్రిల్ 22 : మండలంలోని గ్రామాల్లో సోమవారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసిముద్దయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పొద్దంతా ఎండ కొట్టడంతో ధాన్యాన్ని ఆరబెట్టామని, సాయం త్రం వేళ భారీ వర్షం కురియడంతో ధాన్యం కుప్పల్లోకి వర్షపునీరు చేరిందని రైతులు తెలిపారు. టార్పాలిన్ కవర్లు కప్పినప్పటికీ అడుగు భాగంలో వర్షపునీరు చేరడంతో ధాన్యం తడిసిపోయిందన్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తిచేశారు.

వినోద్ గెలుపు కోసం కృషి చేయాలి

కొడిమ్యాల, ఏప్రిల్ 22 : కరీంనగర్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్‌కుమార్ గెలుపు కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని పూడూర్, గౌరాపూర్, నర్సింహులపల్లి, నమిలకొండ గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు బోడ్డు రమేశ్, వొల్లా